# మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజా దర్బార్‌కు 210 అర్జీలు



**రామచంద్రపురం, పెన్ పవర్ మే 25:**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఇళ్ల స్థలాలు, పింఛన్లు, సిమెంట్ రోడ్లు, మౌలిక వసతులు తదితర సమస్యలపై మొత్తం 210 వినతి పత్రాలను మంత్రికి నేరుగా అందజేశారు.ప్రతి అర్జీని మంత్రి సుభాష్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వేగంగా పరిష్కరించడమే ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రామచంద్రపురం రూరల్ టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు,కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి(డాక్టర్ బాబు) చిర్రా సురేష్,కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# దేవరపల్లిలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు సీఎం చంద్రబాబు వర్చువల్ శంకుస్థాపన





- పారిశ్రామిక అభివృద్ధికి నాంది పలుకనున్న భారీ ప్రాజెక్ట్
- ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం, పెన్ పవర్ మే 25:**కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం మండలం దేవరపల్లిలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కోనసీమ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిశ లభించనుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీఓ జి. మమ్మి, జోనల్ మేనేజర్ రమణారెడ్డి, డీఎల్డీఓ రాజేశ్వరరావు, ఇండస్ట్రియల్ జీఎం అరుణ, ఏపీ ఇండస్ట్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టపర్తి భారతి, యువ నాయకుడు బండారు సంజీవ్ తదితరులతో కలిసి వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేవరపల్లిలో సుమారు 3 ఎకరాల 30 సెంట్ల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు మహిళలకు స్వయం ఉపాధి దారులు విస్తరించనున్నాయని తెలిపారు.కోనసీమ వంటి మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధికి ఇది కీలక అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కాంప్లెక్స్‌ను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. యువత, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తయారీ పరిశ్రమలు, సేవారంగ యూనిట్లు, స్టోరేజీలు, అసెంబ్లింగ్ యూనిట్లు, కొబ్బరి మరియు అరటి ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక వనరులను వినియోగించుకుని చిన్న పరిశ్రమలు స్థాపిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.



ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేవరపల్లి ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## అక్రమ సంబంధం నేపథ్యంగా హత్య కేసు ఛేదన.. ముగ్గురు నిందితుల అరెస్ట్



**కాకినాడ, పెన్ పవర్ మే 25:** కాకినాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వార్ఫ్ రోడ్ వద్ద జరిగిన హత్య కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 92/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సాంకేతిక ఆధారాలు, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సహకారంతో నిందితులను గుర్తించారు.అరెస్ట్ చేసిన వారిలో ఒక జువెనైల్‌తో పాటు బర్రికల లక్ష్మణరావు అలియాస్ లక్ష్మణ్, పంతాడి లక్ష్మణ్ ఉన్నారు. కాకినాడ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు, కాకినాడ సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవ్ రాజ్ మనీష్ సూచనలతో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగ దుర్గారావు బృందం దర్యాప్తు చేపట్టింది.పోలీసుల వివరాల ప్రకారం, మృతుడు కర్రి చందు (39) జువెనైల్ తల్లితో అక్రమ సంబంధం పెట్టుకున్న నేపథ్యంలో, జువెనైల్ మరో ఇద్దరి సహాయంతో రాయితో కొట్టి హత్య చేసినట్లు విచారణలో తేలింది. నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. కేసును వేగంగా ఛేదించిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం... మన ఊరు-మన బాధ్యత ఫౌండేషన్...




**శంఖవరం మే 25 పెన్ పవర్ :-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో మండల కేంద్రమైన శంఖవరం గ్రామం మన ఊరు - మన బాధ్యత ఫౌండేషన్ లో ఆధ్వర్యంలో శంఖవరం స్థానిక అంబేద్కర్ కాలనీలోగల ఆర్ల రాజుబాబు మరియు బత్తిన రత్న కుమారి మృతి చెందగా వారి కుటుంబానికి 25 కేజీల రైస్ బాగ్, రూ. 1000/- నగదు అందించడం జరిగింది. అంబేద్కర్ కాలనీలో గల వ్యక్తులు ఎవరు మృతి చెందిన ఈ విధంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బోడపాటి మణిబాబు, గునపర్తి అపురూప్, బడే డేవిడ్ రాజు,రాయి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జలధార - జలహారతి పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,మే 25:**జలధార - జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో డ్వామా, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో జలధార - జలహారతి కార్యక్రమం కింద మొత్తం 2061 పనులను గుర్తించగా, వాటిలో 1837 పనులకు మంజూరు లభించిందన్నారు.వీటిలో ఉపాధి హామీ పథకం కింద 1632 పనులు, ఇరిగేషన్ శాఖ కింద 201 పనులు ఉన్నాయని తెలిపారు. అలాగే జిల్లాలో 533 చెరువులకు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు వెల్లడించారు.చెరువులకు అనుసంధానంగా ఉన్న కాలువల పూడికతీత, ఫీడర్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



అవసరమైన చోట మిషన్లను వినియోగించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఎంపీడీవో కనీసం రెండు చెరువులను ప్రత్యేకంగా దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.జలధార - జలహారతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, అధికారులు సమిష్టిగా పనిచేసి పనులను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, అన్ని మండలాల ఎంపీడీవోలు,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.




01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# ఖరీఫ్ సీజన్ కు రైతులకు సేద్యపు నీరు సకాలంలో అందేనా?!





**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 25:** మండలంలో ఖరీఫ్ సీజన్ కు రైతులకు సేద్యపనీరు సకాలంలో అందించే పరిస్థితులు కానరావడం లేదు. మండల వ్యవసాయ శాఖ అధికారులు నేటి (మే25) నుంచి 30వ తేదీ వరకు ఖరీఫ్ సీజన్ కు మండల రైతాంగం సేద్యానికి సమాయత్తం కావాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజేష్ ఆదివారం పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మండలంలో ప్రతి గ్రామంలో గల గ్రామ సచివాలయం , రైతు సేవా కేంద్రాల వద్ద సకాలంలో పంటలు వేసి అధిక దిగుబడులు సాధించవచ్చుని తెలిపారు. మండల పరిధి సి రాయవరం వద్ద గల మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద తిమ్మరాజు చెరువు సుమారు 6096 ఎకరాలకు రైతులకు సాగునీరు అందించాల్సి ఉంది. ఓట్టిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో గల ఏలేశ్వరం, లింగంపర్తి, భద్రవరం, పేరవరం, సిరిపురం, ఏలూరు పరిధిలో గ్రామాల ఆయకట్టుకు సేద్యపు నీరు, పశువులకు త్రాగునీరు అందించాలి. సకాలంలో రైతులకు సాగు నీరు అందించడానికి,6 నీటి తీరువా సంఘాలు ఏర్పడ్డాయి. సేద్యపు నీరు రైతులకు చేరాలంటే ముందస్తుగా వేసవికాలం ఏప్రిల్, మే నెలల్లో పంటకాలువల్లో పూడికతీత లు మైనర్ ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో నీటి తీరువా సంఘాలే నిర్వహించాలి. కానీ వాస్తవానికి విరుద్ధంగా ఇక్కడ భిన్న పరిస్థితులు నెలకొన్నాయి. తిమ్మరాజు చెరువు పూర్తిగా ఎండిపోయి ఉంది. వర్షాకాలం సమయం ఆసన్నమైంది. రైతుల సేద్యానికి సిద్ధం కానున్నారు. మే, జూన్ నెలల్లో వర్షపాతం నమోదయ్యే అవకాశం కూడా ఉందని గత గణాంకాలు వివరిస్తున్నాయి. కానీ ఇప్పటివరకు అధికారులు నిమ్మకు నీరేత్తినట్లే ఉన్నారు. నీటి తీరువా సంఘాలు ఏం చేస్తున్నాయో రైతులకు అయితే అర్థం కావడం లేదు. తిమ్మరాజు చెరువు నుంచి నీటిని విడుదల చేసే పంట కాలువలు చెత్తాచెదారులతో, పూడికలు పేరుకుపోయి రైతుల సేద్యానికి ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వలేని దుర్భర పరిస్థితిల్లో ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ విదేశీ పర్యటనలో ఉన్నారు. మైనర్ ఇరిగేషన్ అధికారులు సమస్య లను అసలు పట్టించుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పంటకాలవల్లో పూడికలు తొలగించి , సకాలంలో రైతాంగానికి సేద్యపు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని తిమ్మరాజు చెరువు ఆయకట్టు రైతాంగం కోరుతున్నారు.

# ప్రత్తిపాడు మండలంలో పలువురికి ముద్రగడ గిరిబాబు పరామర్శ.





**కిర్లంపూడి, పెన్ పవర్, మే 25**: ప్రత్తిపాడు మండలంలో పలు కుటుంబాలను నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సోమవారం పరామర్శించారు. ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామానికి చెందిన బొడ్డు చిన్న, తండ్రి బొడ్డు నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు వారి నివాసానికి వెళ్లి నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పెదశంకర్లపూడి గ్రామానికి చెందిన దళే సింగరయ్య తండ్రి దలే కామరాజు ఇటీవల కాలం చేశారు. దీంతో విషయం తెలుసుకున్న గిరిబాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన బొల్లు వీరాస్వామి సతీమణి సుబ్బయ్యమ్మ ఇటీవల కాలం చేశారు. విషయం తెలుసుకున్న గిరిబాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన దొడ్డిపట్ల ప్రకాశరావు సతీమణి నాగరత్నం ఇటీవల కాలం చేశారు. విషయము తెలుసుకున్న గిరిబాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల భర్త, సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బెంతుకుర్తి అబ్బాయి బ్రెయిన్ స్ట్రోక్ తో ఆదివారం అకస్మిక మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న గిరిబాబు సుశీల కుటుంబ సభ్యులను పరామర్శించి అబ్బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కోసం, గ్రామ అభివృద్ధి కోసం అబ్బాయి చేసిన సేవలను ఈ సందర్భంగా గిరిబాబు గుర్తుచేశారు. ఆయన మృతి గ్రామానికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండలంలోని ఆయా గ్రామాలవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






## విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు -- అధికారులతో ఎమ్మెల్యే బండారు సమీక్ష



**రావులపాలెం పెన్ పవర్ మే 25:**వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతో సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొత్తపేట డీఈఈ డి. చిట్టిరాజు, మండపేట డీఈఈ సి.హెచ్. శ్రీధర్, రావులపాలెం ఏఈ పి. నరేష్, ఆలమూరు ఏఈ డి.ఎం.కె. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో కొత్తగా 69 ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయిన వెంటనే మార్పిడి చేసేందుకు అదనంగా 50 ట్రాన్స్ఫార్మర్లు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో తక్షణమే కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన వెంటనే ఏసీలు ఆఫ్ చేసి, తిరిగి సరఫరా ప్రారంభమైన అరగంట తర్వాత మాత్రమే ఆన్ చేయాలని వినియోగదారులకు సూచించారు. ఇలా చేయడం వల్ల లో వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ పరికరాల నష్టం తగ్గుతాయని తెలిపారు.

బుధవారానికల్లా ఏనుగుల మహల్ సబ్ స్టేషన్ అందుబాటులోకి వస్తుందని, 33/11 నర్సిపూడి సబ్ స్టేషన్ మంజూరైందని ఎమ్మెల్యే వెల్లడించారు. భవిష్యత్తులో లో వోల్టేజ్, విద్యుత్ అంతరాయ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ వైర్లు మార్చాలని.

-విద్యుత్ శాఖ అధికారులకు పీసీసీ సభ్యులు ధరణాలకోట శ్రీను వినతి.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, మే 25**: మండల కేంద్రమైన ప్రత్తిపాడు శివాలయం వీధిలో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ వైర్లను తక్షణమే మార్చాలని ప్రత్తిపాడు సబ్ స్టేషన్ విద్యుత్ అధికారులకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ధరణాలకోట శ్రీను సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ శివాలయం వీధిలో ఉన్న వైర్లు ప్రమాద భరితంగా మారడంతో ఆదివారం మధ్యాహ్నం ఒక వైరు తెగిపడిందన్నారు. తక్షణమే పంచాయతీ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది వచ్చి బాగు చేయడం జరిగిందన్నారు. వైరు తెగిపడిన సమయంలో అదృష్టవశాత్తు జనసంచారం లేకపోవడంతో ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగలేదన్నారు. వైర్లు బాగా పాతబడిన కారణంగా ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వైర్లు మార్చాలని కోరారు. ఈ సందర్భంగా రూరల్ విద్యుత్ సిబ్బంది వెంకటరమణ కు వినతిపత్రం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో దాసరి సత్తిబాబు,ఏనుగుపల్లి రాంబాబు, ఎస్ కోటేశ్వరరావు ఇరుకుల చక్రం తదితరులు పాల్గొన్నారు.

## వేదిరేశ్వరం పల్లపు కాలనీలో విద్యుత్ సమస్యకు పరిష్కారం -- అధికారులకు ప్రజల అభినందనలు



**రావులపాలెం పెన్ పవర్ మే 25:**వేదిరేశ్వరం పల్లపు కాలనీలో గత వారం రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యను విద్యుత్ శాఖ అధికారులు త్వరితగతిన పరిష్కరించడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తరచూ విద్యుత్ అంతరాయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా కొత్తపేట విద్యుత్ శాఖ అధికారి ఏడీ గారు, రావులపాలెం ఏఈ గారు, వేదిరేశ్వరం లైన్మెన్ రవికుమార్ గారికి పల్లపు కాలనీ ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యను తమ సమస్యగా భావించి వేగంగా స్పందించిన అధికారుల సేవాభావాన్ని వారు అభినందించారు.

అలాగే సమస్య పరిష్కారంలో సహకరించిన స్థానిక నాయకులకు, ప్రజాప్రతినిధులకు కూడా గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యుత్ సమస్య కారణంగా గృహ అవసరాలు, తాగునీటి సరఫరా, విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయం కలిగిందని, ప్రస్తుతం సమస్య పూర్తిగా పరిష్కారమవడంతో కాలనీలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు పేర్కొన్నారు.ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. అధికారులు -- ప్రజల సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ఈ ఘటన మరోసారి నిరూపించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## బౌద్ధ ధర్మమే సమాజ మార్పుకు మార్గం -- భిక్షువు పూజ్యబాంతి జి అనాలియో

* **అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన దారిలో నడవాలని పిలుపు**

**కాజులూరు,మే 25 పెన్ పవర్:**బౌద్ధ ధర్మ ప్రచారం, సామాజిక చైతన్యం, అణగారిన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా బౌద్ధ దమ్మ ప్రచార మిత్ర సంస్కార సభ కాజులూరులో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో త్రి రత్న బౌద్ధ దమ్మ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పి. నరసింహమూర్తి,కాజులూరు మండల అధ్యక్షులు కూటి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభ ఆద్యంతం ఆలోచింపజేసేలా సాగింది.సమాజంలో అణగారిన వర్గాల ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి కోసం బౌద్ధ ధర్మ ప్రచారం అత్యవసరమని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన సిద్ధాంతాల అమలే సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గమని సభలో వక్తలు అభిప్రాయపడ్డారు.

బౌద్ధం సమాజానికి వెలుగుదారి

“దమ్మ దీక్ష సంస్కార ప్రవచనం” అంశంపై ఉండ్రాజవరం మైత్రేయ బుద్ధ విహార్ ప్రధాన భిక్షువు పూజ్యబాంతి జి అనాలియో ప్రసంగిస్తూ, నేటి సమాజంలో బౌద్ధ ధర్మం ప్రాధాన్యత మరింత పెరిగిందన్నారు. బుద్ధుని ఆలోచనలు మానవాళిని శాంతి, సమానత్వం, సత్య మార్గంలో నడిపిస్తాయని చెప్పారు. వ్యక్తిగత స్వార్థాలతో మానవ సంబంధాలు దిగజారుతున్న ఈ కాలంలో భారతదేశానికి బౌద్ధ ధర్మం అత్యవసరమైందని పేర్కొన్నారు. ఈ మార్పును యువత ముందుండి సమాజంలోకి తీసుకెళ్లాలని, త్రి రత్న బౌద్ధ కమిటీ వంటి సంస్థలు మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**పతాకావిష్కరణ -- జ్యోతి ప్రజ్వలన**

కార్యక్రమానికి త్రి రత్న బౌద్ధ దమ్మ సొసైటీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గిడ్ల వీరప్రసాద్ ఆహ్వానం పలికారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కోరుకొండ బాబ్జి పతాకావిష్కరణ



చేశారు. బౌద్ధ ధమ్మ పోషకులు డాక్టర్ కాకర రామస్వరూప్ జవహర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. సామాజిక న్యాయ సాధన సమితి అధ్యక్షురాలు డాక్టర్ కోరుకొండ భానుమతి, ప్రముఖ బౌద్ధ ధమ్మ పోషకులు డాక్టర్ కాకర రామ సులోచన జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో త్రి రత్న బౌద్ధ దమ్మ సొసైటీ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు పి. నరసింహమూర్తి, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు గుత్తాల శ్రీరాములు, సెక్రటరీ నేలపూడి పెద్దిరాజు, జనచైతన్య మండలి వ్యవస్థాపకులు వెయ్యల పావన



ప్రసాద్, కాకినాడ అంబేద్కర్ బుద్ధ విహార్ సెక్రటరీ డాక్టర్ కాశి రామారావు, యానం విశ్రాంత ఆర్ఈవో నామాడి అప్పారావు, విశ్రాంత ఎంపీడీవో మారెళ్ల రాఘవులు, విశ్రాంత ప్రిన్సిపాల్ పాకా చంద్రరావు, కాకినాడ ఏసీటీఓ సాంబతుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**కూటి రంజిత్ కుమార్‌కు ప్రశంసా పత్రం**

ఈ సందర్భంగా బౌద్ధ భిక్షువు పూజ్యబాంతి అనాలియో చేతుల మీదుగా ధమ్మదీక్ష సంస్కార సేవలకు గుర్తింపుగా కాజులూరు మండల అధ్యక్షులు కూటి రంజిత్ కుమార్‌కు ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు.

బౌద్ధ భీమ్ గీతాలతో అలరించిన ఆర్కెస్ట్రా ,సుందరపల్లి ఫణికుమార్ ఆధ్వర్యంలోని “జై భీమ్ ఆర్కెస్ట్రా” ఆలపించిన బౌద్ధ, భీమ్ గీతాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా త్రి రత్న బౌద్ధ దమ్మ సొసైటీ కాజులూరు మండల అధ్యక్షులు కూటి రంజిత్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ మండల అధ్యక్షులుపోతుల మోహనరావు





**గండేపల్లి, పెన్ పవర్ మే 25:** గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు ఆదివారం గండేపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు.

ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎలుగంటి నాగేశ్వరరావు తల్లి వారి కుటుంబ సభ్యులను, అల్లాడి వెంకన్న తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని, అలాగే తెలుగుదేశం పార్టీ వీరాభిమాని నాళం దేవుడు మరణించడంతో ఆ కుటుంబాన్ని పోతుల మోహనరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, ముంగర సూర్యారావు, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, వీరమల్ల సూరిబాబు, గరిగిపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం రాహత్ స్కీముపై ఫ్లెక్స్ అవగాహన...

✸ అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు





**శంఖవరం మే 25 పెన్ పవర్:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో శంఖవరం మండలం లో కత్తిపూడి హైవే అన్నవరం దేవస్థానం టెంపుల్, మండపం సెంటర్ లో అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు ప్రజలకు ఫ్లెక్సీలు ద్వారా ఆహ్వానం కల్పించారు. రోడ్డు ప్రమాద బాధితులకు 1,50,000 విలువచేసే సుమారు 7 రోజులు పాటు ఉచిత వైద్యం అందించేందుకు గాను సెంట్రల్ గవర్నమెంట్ పీఎం రాహత్ స్కీముని ప్రవేశ పెట్టినారు.

ఈ స్కీం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురి అయిన వారికి సుమారు జిల్లాలో 56 ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఉచితంగా వైద్యం చేస్తారు దానికి గాను ఎటువంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను గాని లేదా ఈ స్కీముకి కాకినాడ జిల్లా లైజనింగ్ అధికారి జీవీ రామారావు ఫోన్ నెంబర్ 8897198124 ను సంప్రదించ వలసినదిగా తెలియ పరచడమైనది.ట్రీట్మెంట్ చేయించు కొనుట కొరకు ఎటువంటి పత్రాలు అవసరం లేదు

సదరు విషయాన్ని ఫ్లెక్సీ బోర్డుల ద్వారా ప్రజలకు అవగాహన కొరకు కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఏర్పాటు చేయించినారు

## వ్యాయామం, యోగాతో థైరాయిడ్ సమస్యలకు చెక్

✸ డా. అడ్డాల సత్యనారాయణ



**కాకినాడ, పెన్ పవర్ మే 25:**ప్రతిరోజూ వ్యాయామం, యోగా చేయడం ద్వారా హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవచ్చని ప్రముఖ వైద్య నిపుణులు డా. అడ్డాల సత్యనారాయణ అన్నారు. ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం సందర్భంగా స్థానిక అడబాల ట్రస్ట్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.థైరాయిడ్ అనేది మెడ భాగంలో ఉండే సీతాకోకచిలుక ఆకార గ్రంథి అని, ఇది శరీర జీవక్రియను నియంత్రించే టి3, టి4 హార్మోన్లను ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. ఈ హార్మోన్లు శరీర ఉష్ణోగ్రత, గుండె వేగం, ఆహారం శక్తిగా మారడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. థైరాయిడ్ సమస్యలు ప్రధానంగా హైపోథైరాయిడిజం, హైపర్ థైరాయిడిజం అనే రెండు రకాలుగా ఉంటాయని వివరించారు. హైపోథైరాయిడిజంలో బరువు పెరగడం, అలసట, చలిని తట్టుకోలేకపోవడం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. హైపర్ థైరాయిడిజంలో వేగంగా బరువు తగ్గడం, గుండెదడ, చెమటలు, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయని చెప్పారు.అయోడిన్ లభించేలా అయోడైజ్డ్ ఉప్పు వాడాలని, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం ద్వారా థైరాయిడ్ సమస్యలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సాగుకు సహాయక్తం





**గండేపల్లి,పెన్ పవర్,మే 25:** గండేపల్లి మండలం మురారి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సాగుకు సమాయత్తం కార్యక్రమము నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని జె .లక్ష్మి మరియు ఏడిఏ జి. శ్రీనివాస్ పాల్గొని రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది “ఎల్ నినో “కారణంగా ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు అందువలన రైతులు కాలా అనుకూలంగా తక్కువ కాలపరిమితి ఉన్న వరి రకాలను సాగు చేయాలని తెలిపారు రైతులకు అవసరమైన ఎరువులను ఆర్ ఎస్ కె లు మరియు సొసైటీల ద్వారా రైతు కార్డుల సహాయంతో అందుబాటులో ఉందని తెలిపారు నానో యూరియా ,నానో డి ఏ పి వాడకం ,గురించి తెలిపారు .భూసారం పెంచేందుకు పీఎండిఎస్ కిట్స్ 32 రకాల విత్తనాలతో కలిపిన కిట్స్ జడ్పీఎన్ఎఫ్ స్టాఫ్ ద్వారా అందుబాటులో ఉన్నాయని చెప్పడం జరిగింది ప్రధానమంత్రి పసల బీమా యోజన క్రాప్ ఇన్సూరెన్స్ గురించి రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఈఓ బలరామకృష్ణ , ఆర్ఎస్కే సిబ్బంది ,సొసైటీ సీఈఓ రైతులు పాల్గొన్నారు

# రూ.2 కోట్లతో రామచంద్రపురం సుందరీకరణకు శ్రీకారం





**గంటాలమ్మ చెరువును ఆధునిక విహార కేంద్రంగా తీర్చిదిద్దనున్న మంత్రి వాసంశెట్టి సుభాష్**

**అభివృద్ధి, ఉపాధి, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం**

**రామచంద్రపురం, పెన్ పవర్,మే 25:**రామచంద్రపురం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరో కీలక అడుగు వేశారు. పట్టణ సుందరీకరణతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా రూ.2 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం శ్రీకారం చుట్టారు.అమృత్ 2.0 పథకం కింద స్థానిక 1వ వార్డు కొత్తూరులో ఉన్న గంటాలమ్మ చెరువును రూ.2 కోట్ల వ్యయంతో ఆధునిక హంగులతో అభివృద్ధి చేయనున్న పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఆధునిక హంగులతో గంటాలమ్మ చెరువు అభివృద్ధి.చెరువు చుట్టూ ఆకర్షణీయమైన వాకింగ్ ట్రాక్, పచ్చదనం నడుమ విశ్రాంతి వాతావరణం, సుందరమైన చెరువు గట్టు, ఆధునిక బోటింగ్ సదుపాయం, విద్యుత్ కాంతులతో అలరారే లైటింగ్ ఏర్పాట్లు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ అభివృద్ధి పనుల అనంతరం గంటాలమ్మ చెరువు పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.ఈ నిర్మాణ బాధ్యతలను సివిట్ ఇన్ఫ్రా లిమిటెడ్ సంస్థకు అప్పగించినట్లు వెల్లడించారు.

“ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటాం”

ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కార్యరూపం దాల్చించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.1 కోట్లతో శివాలయం పార్కు అభివృద్ధి, మెయిన్ రోడ్డుకు సుందరీకరణ పనులు చేపట్టామని తెలిపారు.రామచంద్రపురాన్ని పరిశుభ్రమైన, ఆధునిక, ఆకర్షణీయ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

అమృత్ 2.0 పథకం కింద రూ.15.20 కోట్ల వ్యయంతో 250 కెఎల్ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి పట్టణంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.

మహిళా సాధికారతకు ప్రత్యేక కార్యాచరణ

మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి సుభాష్, ఉపాధి లేని మహిళలు, వితంతువులకు జీవనోపాధి కల్పించేందుకు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధి చేయనున్న చెరువులో చేపలు, రొయ్య పిల్లల పెంపకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, ఉత్పత్తి అయ్యే చేపలను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

500 మంది మహిళలకు ఉపాధి శిక్షణ

రెండు రోజుల్లో ప్రత్యేక వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి సుమారు 500 మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. వాటర్ బాటిల్స్ తయారీ, సానిటరీ న్యాప్కిన్లు, బ్యాగుల తయారీ, మష్రూమ్ కల్టివేషన్, బేకరీ ఉత్పత్తులు, స్వీట్లు తయారీ తదితర 15 విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

అదేవిధంగా దాతల సహకారంతో 15 ఆవులను అందించి పాల ఉత్పత్తి ద్వారా మహిళలకు ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. ఆ పాలను దేవాలయాలు, ఇతర అవసరాలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కళ్యాణ మండపాల్లో జరిగే శుభకార్యాలకు అవసరమైన వంటలు, అలంకరణలు, ఇతర సేవలను మహిళలే నిర్వహించేలా సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ఉపాధి కల్పించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

“ప్రతి కుటుంబంలో ఆర్థిక వెలుగు నింపడమే లక్ష్యం”

పట్టణ సుందరీకరణ మాత్రమే కాకుండా ప్రతి కుటుంబంలో ఆర్థిక స్థిరత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తికి చేరేలా ప్రజాప్రయోజన కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో సరళావతి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్ రాజు, ఈఈ హుస్సేన్, డిఈ శ్రీకాంత్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవల్లి శివ, కడియాల రాఘవన్, గరికపాటి సూర్యనారాయణ, కట్టా నాగేశ్వరరావు, గున్నం వినోద్, ఉండవల్లి కృష్ణ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం

✸ రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉంది: ఐలయ్య





**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 25 :** బీర్ల ఐలయ్య తమ 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో సోమవారం స్వామివారి వ్రతాన్ని ఆచరించి వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు. అయితే అన్నవరం వెళ్తూ ఏలేశ్వరంలోని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు స్వగృహానికి ఆదివారం విచ్చేసిన బీర్ల ఐలయ్యకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, వివాహ దినోత్సవం సందర్భంగా అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దర్శనార్థం వచ్చినట్లు తెలిపారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఉమ్మిడి వెంకట్రావు నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.అనంతరం ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ, బీర్ల ఐలయ్య తమ ఆతిథ్యాన్ని స్వీకరించి అన్నవరంలో బస చేసి, ఉదయం స్వామివారి దర్శనం అనంతరం తెలంగాణకు బయలుదేరనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొంతంశెట్టి చంద్రశేఖర్, వీరబాబు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా కొల్లూరి దివాకర్



**అంబాజీపేట, పెన్ పవర్, మే 25:**మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలను ప్రకటించింది. సాంస్కృతిక విభాగ అధ్యక్షులుగా కొల్లూరి దివాకర సత్యనారాయణ మూర్తి నియమించింది. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ

నేను పార్టీ కి చేసిన సేవలను, పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించి అంబాజీపేట మండల తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ అధ్యక్షులుగా నన్ను నియమించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి, సీనియర్ నాయకులకు, ఆత్మీయ కార్యకర్త సోదరులకు, తెలుగు మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

నాతోపాటు నూతనంగా నియమితులైన అన్ని విభాగాల అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు నా మనఃపూర్వక శుభాభినందనలు. మనమందరం సమిష్టిగా పార్టీ అభివృద్ధికి చేస్తామని అన్నారు.

## రూ 1.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి.




✸ ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఎదుట పీఎం రహత్ స్కీమ్‌పై అవగాహన కార్యక్రమం.

✸ సిఐ,బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మీకాంతం.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్ మే 25:**రూ 1.5 లక్షల వరకు ప్రైవేట్, ప్రభుత్వ, ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బిఎస్ అప్పారావు, ఎస్సై,ఎస్.లక్ష్మి కాంతం అన్నారు. ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం సాయంత్రం పీఎం రహత్ స్కీమ్‌పై ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సీఐ బిఎస్ అప్పారావు, ఎస్సై, ఎస్ లక్ష్మీకాంతం పాల్గొని స్కీమ్ ప్రయోజనాలపై వివరించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 56 ప్రైవేట్,ప్రభుత్వ ఆసుపత్రుల్లో గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందుతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రతి సెంటర్ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.అలాగే పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కూడా ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రోడ్డు ప్రయాణాల్లో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అధికారులు సూచించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# కరెంటు వివాదానికి ముగింపు

**ఏఈ - డీసీ చైర్మన్ మధ్య సయోధ్య.**

**నాయకుల సమక్షంలో రాజీ.**

**ఆలమూరు, పెన్ పవర్,మే 25;**ఆలమూరు మండలంలో ఇటీవల చోటుచేసుకున్న విద్యుత్ శాఖ ఏఈ డి.ఎం.కెడి.ప్రసాద్ డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి మధ్య వివాదానికి తెరపడింది. మండలంలోని చొప్పెల్ల గ్రామంలో తరచూ జరుగుతున్న కరెంటు కోతలపై వివరణ తెలుసుకునేందుకు డీసీ చైర్మన్ గోపాలస్వామి విద్యుత్ శాఖ ఏఈకి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన మాటామాటా తీవ్ర స్థాయికి చేరి, పరస్పరం వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ఈ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారడంతో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, విద్యుత్ శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది సమక్షంలో ఇరువురి మధ్య చర్చలు నిర్వహించారు. అనంతరం అపార్థాలను పక్కనపెట్టి సమస్యను సర్దుబాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా మెర్ల గోపాలస్వామి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తరచూ ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాల బాధతోనే ఆవేశంగా మాట్లాడినట్లు తెలిపారు. ఏఈపై



తనకు ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేదా ద్వేషం లేదని స్పష్టం చేశారు. చర్చల అనంతరం ఇరువురు ఒకరికి ఒకరు క్షమాపణలు చెప్పుకుని, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.




## లక్ష్మి నాయుడు మెమోరియల్ ఎస్పిఎల్ సీజన్-7 క్రికెట్ పోటీల విజేతగా నాయుడు లైన్స్...

**విజేతలకు బహుమతులు అందించిన కుండ్రపు నాని దంపతులు..**





**శంఖవరం మే 25 పెన్ పవర్ :-**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో మండల కేంద్రం శంఖవరం గ్రామ ఏపీ మోడల్ స్కూల్ శివారున గల క్రీడా మైదానంలో కుండ్రపు నాని ఆధ్వర్యంలో లక్ష్మి నాయుడు మెమోరియల్ శంఖవరం ప్రీమియర్ లీగ్ సీజన్ 7 క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి.

నాయుడు లైన్స్ జట్టు మరియు సచిన్ బ్లాస్టర్స్ మధ్య ఉత్కంఠ పోరు నెలకొంది. ఈ పోటీలలో 7 జట్లు తలపడగా నాయుడు లైన్స్ జట్టు ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచి విజయాన్ని కైవసం చేసుకుంది.

ద్వితీయ స్థానంలో సచిన్ బ్లాస్టర్స్ జట్టు నిలిచింది.

లక్ష్మి నాయుడు మెమోరియల్ శంఖవరం ప్రీమియర్ లీగ్ సీజన్ 7 క్రికెట్ పోటీల కార్యనిర్వాహకులు పోలిమాటి శాంతి భరత్, శికోలు నాగు సమక్షంలో విజేతలుగా నిలిచిన వారికి కుండ్రపు నాని దంపతులు బహుమతులను అందజేశారు.

ఈ పోటీలలో బత్తిన శివరాం ఉత్తమ పరుగులు సాధించి ప్రత్యేక స్థానంలో నిలిచారు.

ఈ సందర్భంగా జై భీమ్ యూత్ సభ్యుడు గునపర్తి అపురూప్, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు శాంతి భరత్, శికోలు నాగు, వ్యాయమ ఉపాధ్యాయుడు పులి రవిశంకర్ మాట్లాడుతూ, వేసవిలో క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ఈ క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వంతో పాటు మంచి స్నేహభావం పెరుగుతుందని, అలాగే సామాజిక సేవా భావాలు అలవడతాయని అన్నారు. ఈ క్రికెట్ పోటీలలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పోటీల నిర్వాహకుడు, అంబేద్కర్ వాది కుండ్రపు నాని మాట్లాడుతూ, నా తల్లిదండ్రులను స్మరించుకొని గ్రామ యువతలో ఉత్సాహాన్ని పెంపొందించేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఈ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు.

కార్యక్రమంలో శంఖవరం ప్రీమియర్ లీగ్ సీజన్ 7 నిర్వాహకులు, గ్రామ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఊరటనిచ్చిన విద్యుత్ శాఖ.



- ఎండల తీవ్రతతో త్రీఫేస్ సరఫరా వేళల్లో మార్పు.
- ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అందజేత

**ఆలమూరు, పెన్ పవర్,మే 25;**తీవ్ర ఎండల నేపథ్యంలో చెముడులంక, బడుగువానిలంక గ్రామాల రైతులకు ఊరటనిచ్చే నిర్ణయాన్ని విద్యుత్ శాఖ తీసుకుంది. రైతులు పొలాల్లో మోటార్లు సరిగా తిరగక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమయాలను మార్చినట్లు అధికారులు వెల్లడించారు.

మంగళవారం నుంచి ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయనున్నట్లు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ మార్పుతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో రైతులు పడుతున్న ఇబ్బందులు తగ్గనున్నాయని తెలిపారు. రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని నాగిరెడ్డి వెంకటరత్నం మండపేట ఏడి సీహెచ్ శ్రీధర్, ఆలమూరు ఏఈ డీఎంకేడీ ప్రసాద్‌లతో చర్చించారు. మండల నాయకులతో కలిసి జరిగిన సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించగా అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే సమయ మార్పుకు అంగీకరించినట్లు తెలిసింది. ఈ నిర్ణయంతో రెండు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బందనపూడిలో రూ.36 లక్షల గ్రామ హెల్త్ క్లినిక్‌కు శంకుస్థాపన





- ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- వాసంశెట్టి సత్యం

**కాజులూరు, మే 25 పెన్ పవర్:** కాజులూరు మండలంలోని బందనపూడి గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.36 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కాజులూరు ఎంపీడీఓ జె. రాంబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న ఈ నిర్మాణం గ్రామీణ ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ... ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందన్నారు. గ్రామ హెల్త్ క్లినిక్ నిర్మాణం పూర్తయిన అనంతరం బందనపూడి గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ స్థాయికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బందనపూడి మాజీ సర్పంచ్ దేగల తిరుమల వేణి, జనసేన యువనేత డాక్టర్ దేగల నాగేంద్ర, సలాది సాయిబాబు, ఏఎంసీ డైరెక్టర్ సలాది పుష్పవతి,దడాల నాగార్జున,పోతురాజు భీమారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్ వాడపల్లి, నీటి సంఘం అధ్యక్షులు సలాది శ్రీనివాస్, పేపకాయల బాబ్జి,పెంకే అప్పన్న, గొల్ల పాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు నక్క శ్రీను,అంగర కృష్ణ, కూటమి పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్‌లో మహానాడు సన్నాహక సమావేశం

- క్లస్టర్ స్థాయిలో పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు
- సమిష్టి కృషితో మహానాడును విజయవంతం చేద్దాం : గన్ని కృష్ణ






**కాకినాడ, పెన్ పవర్,మే 25:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కాకినాడ రూరల్ నాయకత్వం సన్నద్ధమైంది. మహానాడు నిర్వహణ, క్లస్టర్ వారీ ఏర్పాట్లపై సమీక్షించేందుకు రూరల్ నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు గన్ని కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ... క్లస్టర్ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి మహానాడును కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కో-కో ఆర్డినేటర్ కటకశెట్టి ప్రభాకర్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా పాల్గొన్నారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు కొల్లాబత్తుల అప్పారావు, మేక లక్ష్మణమూర్తి, మట్టా ప్రకాష్ గౌడ్, సీతయ్యదొర, కముజు నెహ్రూ, కర్రి వెంకటరాజు, తాతపూడి రామకృష్ణ తదితర క్లస్టర్ ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. మహానాడు కార్యక్రమాన్ని పూర్తి సమన్వయంతో, కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన కార్యాచరణపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

## మండల తెలుగు యువత కృష్ణ చైతన్య, తెలుగు మహిళ చిన్నం లక్ష్మి..

- టిడిపి అనుబంధ కమిటీలు ఏర్పాటు



**అంబాజీపేట, పెన్ పవర్, మే 25:** తెలుగుదేశం పార్టీ మండల అనుబంధ కమిటీలు ప్రకటించినట్లు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గూడాల ఫణి, రవణం రాములు తెలిపారు. ఈ మేరకు ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. మండల తెలుగు యువత అధ్యక్షులుగా జోగి కృష్ణ చైతన్య, తెలుగు మహిళగా చిన్నం లక్ష్మిలను నియమించామని తెలిపారు. అలాగే వాణిజ్య విభాగం అధ్యక్షులుగా లక్కింశెట్టి లక్ష్మీనారాయణ, బీసీ సెల్ అధ్యక్షులుగా యడ్లపల్లి తుక్కియ్య, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా కొల్లూరి దివాకర సత్యనారాయణమూర్తి, రైతు విభాగం అధ్యక్షులుగా దంతులూరి సూర్యనారాయణరాజు, టిఎన్టీయుసి అధ్యక్షులుగా రంకిరెడ్డి రామారావు లతో పాటు వివిధ విభాగాలలో ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించినట్లు వారు తెలిపారు. వీరంతా ఈనెల 27, 28 తేదీలలో క్లస్టర్ల పరిధిలో నిర్వహించే హైబ్రిడ్ మహానాడును విజయవంతం చేయాలని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేలా గ్రామస్థాయిలో పనిచేయాలని మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సూచించారు. మండల అనుబంధ విభాగాలలో నూతనంగా ఎన్నికైన వారికి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు
# మంత్రి సుభాష్ సానుకూల స్పందన

* పాత ఎంఆర్వో కార్యాలయ భవనం కేటాయించాలని న్యాయవాదుల విజ్ఞప్తి





**రామచంద్రపురం, పెన్ పవర్ మే 25:** రామచంద్రపురంలో మంజూరైన అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు అవసరమైన భవనం కేటాయింపుపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సానుకూలంగా స్పందించారు. సోమవారం సాయంత్రం టీడీపీ కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు మంత్రిని కలిసి కోర్టు ఏర్పాటుకు కోర్టు ప్రాంగణంలోని పాత మండల రెవెన్యూ కార్యాలయ భవనాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు మాట్లాడుతూ... కక్షిదారుల సౌకర్యార్థం అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టును త్వరితగతిన ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కోర్టు అవసరాల కోసం పాత మండల రెవెన్యూ కార్యాలయ భవనాన్ని అనుమతించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్.. కోర్టు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాత ఎంఆర్వో కార్యాలయ భవనం కేటాయింపుపై సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ చైర్మన్ గరికపాటి సూర్యనారాయణమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,సీనియర్ న్యాయవాదులు పద్మనాభరాజు,కముజు సూర్యనారాయణ,చిప్పాడ గోవిందాచార్యులు,వెలగల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు ఇటుకబట్టీ యూనియన్‌కు నూతన కమిటీ

* ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు



**ఆలమూరు, పెన్ పవర్,మే25;** ఆలమూరు ఇటుకబట్టీ యూనియన్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు బట్టి యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో యూనియన్‌కు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. యూనియన్ బలోపేతం, సభ్యుల మధ్య సమన్వయం, సంఘ ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించినట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. నూతన కమిటీలో సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్, నల్ల వెంకన్న, చీపురుపల్లి గణేష్, తాడి శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. యూనియన్ సభ్యులు సమక్షంలో జరిగిన సమావేశంలో కమిటీ ఏర్పాటుకు సంబంధించిన నిర్ణయం తీసుకున్నారు. ఇటుకబట్టీ యజమానుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, యూనియన్ తరఫున సమిష్టిగా పనిచేయడం, సభ్యుల మధ్య ఐక్యతను కాపాడడం వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక దృష్టి సారించనుందని సభ్యులు తెలిపారు. యూనియన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, కొత్త కమిటీ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాలని సభ్యులు ఆకాంక్షించారు.ధ

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ 1,00,001/-విరాళం



కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి శ్రీకాకుళం వాస్తవ్యులు సిగిలపల్లి హృతిక రూ1,00, 001/- (ఒక లక్ష రూపాయిల) విరాళంగా దేవస్థానం అధికారులకు అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం మే 26వ తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

# జనసేన నాయకులు కొర్లపాటి గోపి జన్మదిన వేడుకలు



**అంబాజీపేట, పెన్ పవర్, మే 25:** ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, జనసేన నాయకులు కొర్లపాటి గోపి జన్మదిన వేడుకలు అభిమానులు ఘనమగా నిర్వహించారు. ఆయన స్వగృహంలో జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గోపి కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వర రావు, అంబాజీపేట సొసైటీ త్రిసభ్యకమిటి చైర్మన్ లు అరిగెల సూరిబాబు, గంగలకుర్రు సొసైటీ చైర్మన్ అల్లాడ రవి, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీ నివాసరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ, సీనియర్ టిడిపి నాయకులు నాగాబత్తుల సుబ్బారావు, ఏఎమ్ సి వైస్ చైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, టిడిపి మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కొల్లూరి దివాకర్, అప్పన శ్యామ్, అప్పన రాము, బండారు మల్లిబాబు, కత్తుల బాబులు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతలో ఉపాధి కూలీలకు కూల్‌డ్రింక్స్ పంపిణీ



**వైసీపీ నాయకుడు టేకుమూడి దుర్గారావు**



**కాజులూరు, పెన్ పవర్, మే 25:** మండుటెండల్లో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలకు వైసీపీ నాయకుడు టేకుమూడి దుర్గారావు కూల్‌డ్రింక్స్ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గొల్లపాలెం గ్రామ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్దకు స్వయంగా వెళ్లి చల్లని పానీయాలు అందజేస్తూ వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ... ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సామాజిక సేవలో భాగంగానే వారికి కూల్‌డ్రింక్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వేసవిలో ఉపాధి పనులు నిర్వహించే కార్మికులకు గ్లూకోజ్ ప్యాకెట్లు, మజ్జిగ, తాగునీటి సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరాలు మండల స్థాయి అధికారులు కల్పించాలని సూచించారు. ఇదిలా ఉండగా, త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టేకుమూడి దుర్గారావు గ్రామ ప్రజలకు మరింత చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారనే చర్చ స్థానికంగా సాగుతోంది. గొల్లపాలెం పంచాయతీ బీసీ రిజర్వేషన్ వస్తే సర్పంచ్ పదవికి పోటీ చేయాలనే ఆలోచనతో ఇప్పటికే పలువురు నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండేందుకు అభ్యర్థులు ముందుగానే ప్రజల్లో పరిచయం పెంచుకుంటున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అయితే దుర్గారావు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు.

## ఏడువారాల వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు -- నిత్య అన్నదానానికి 50 వేల విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ మే 25:** వాడపల్లి ఏడువారాల వెంకన్న ఆలయ దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తుల కోరికలు తీర్చే కలియుగ చందన స్వరూపుడైన వేంకటేశ్వర స్వామి దేవస్థానం వారి దర్శనార్థం రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు చేరుకుని, ఏడువారాలు మొక్కుకుని తమ మొక్కులుచెల్లించుకుంటున్నారు. సోమవారం ఆలయ సన్నిధిలో నిర్వహించిన అష్టోత్తర, నిత్య కళ్యాణం పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి గుంటూరు పట్టణానికి చెందిన తాడికొండ కుందన రాశి గారు మరియు వారి కుటుంబ సభ్యులు 50,000/- రూపాయలు విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ అసిస్టెంట్ అధికారి వెంకట రాజు స్వామివారి చిత్రపటాన్ని వారికి బహుకరించారు.

## ఈనెల 27,28 తేదీలలో జరిగే మహానాడు విజయవంతం చేయాలి



**అంబాజీపేట, పెన్ పవర్, మే 25:** క్లస్టర్ పరిధిలో ఉన్న 7 గ్రామాల టిడిపి నాయకుల తో క్లస్టర్ 9 ఇంచార్జి దాసరి వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం పుల్లేటికుర్రులో ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సమావేశం లో ఈనెల 27, 28. తేదీలలో పుల్లేటికుర్రు లో జరగబోవు మహానాడు గురించి ఏర్పాటు లపై చర్చించారు. మహానాడులో ముఖ్యమంత్రి నిర్వహణ బాధ్యతలు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు తెలుగుదేశం పార్టీ యువ కిషోరం రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సూచనలతో అందరూ కూడా అంకితభావంతో పని చేయాలని సూచించారు. మన మహానాడు పండుగని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులకు బూత్ కన్వీనర్స్ ఏరియా ఇన్ ఇన్చార్జిలకు సీనియర్ నాయకులు దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడాల ఫణి, రవణశీ రాము, క్లస్టర్ కో కన్వీనర్ చిన్నం బాల విజయరావు, పెదపూడి శ్రీనివాస్ రావు, ఆకుల సూరిబాబు, సుంకర గణపతి, దొమ్మేటి సురేష్. యనమదల రాజబాబు. ఎడ్లపల్లి తుక్కయ్య, ఏళ్ల సత్యనారాయణ పెట్టాకిషోర్. మంద రాజేష్, పెచ్చెటి హరిబాబు, అందే సుబ్రహ్మణ్యం దైవపు నందయ్య, కాసా నాగమలేశ్వరరావు. దంగేటి రాధాకృష్ణ, కొట్టుశీ గణేష్ , కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ మహానాడు కోసం అల్లవరంలో భారీ ఏర్పాట్లు...

మూడు క్లస్టర్లలో ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధం..



**అల్లవరం,పెన్ పవర్, మే 25:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని అల్లవరం మండలంలో ఈనెల 27, 28 తేదీల్లో క్లస్టర్ల విధానంలో అట్టహాసంగా నిర్వహించేందుకు సన్నద్ధం అయ్యింది.. ఈమేరకు అల్లవరం మండలంలో నిర్వహించనున్న మహానాడు సభలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు మూడు కళ్యాణ మండపాలను సిద్ధం చేస్తున్నారు. అల్లవరం టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో జరుగుతోన్న ఏర్పాట్లను సోమవారం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పరిశీలించారు. అల్లవరం మండలంలో మొత్తం మూడు క్లస్టర్లుగా విభజించి మొత్తం మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు కవర్ అయ్యేలా మహానాడు సభలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అల్లవరంలోని క్లస్టర్ -6 ను అల్లవరంలోని పులవర్తి సత్తిబాబు కళ్యాణ మండపంలో టీడీపీ రైతు విభాగ నాయకుడు వేగిరాజు వెంకటరాజు సారధ్యంలో నిర్వహించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు సత్తిబాబు రాజు వెల్లడించారు. అదేవిధంగా క్లస్టర్ -7 కు సంబంధించి అల్లవరంలోని బసవా మంగాయమ్మ కల్యాణ మండపం వద్ద నిర్వహించే మహానాడు సభా కార్యక్రమం రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు (కేవీ) సాధర్యంలో సాగుతుందని, క్లస్టర్ -8కు సంబంధించి గుడ్డివాని చింత వద్దనున్న గుబ్బల మాతాసత్యకస్తూరి కన్వెన్షన్ హాలులో సమన్వయకమిటీ నాయకుడు బండిగుప్తాపు సత్తిబాబు సారధ్యంలో మహానాడు సభ జరుగుతుందని వెల్లడించారు. 27, 28 తేదీల్లో వర్చువల్గా నిర్వహించే ఈకార్యక్రమాలకు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని సత్తిబాబు రాజు కోరారు.